# పచ్చప్యాంటు

—దాసరి శ్రీనివాసరావు

సాంబు ఆశగా చూస్తున్నాడా ప్యాంటుని ఎందుకో చూస్తున్నకొద్దీ మరీ మరీ చూడాలనిపిస్తే ఆ పచ్చ ప్యాంటుని కొనుక్కోవాలనుకున్నాడు.

కానీ ఇంట్లో పరిస్థితులు గుర్తుకొచ్చాయి. సాంబుకి. రెక్కాడితే గానీ డొక్కాడని బ్రతుకులు తమవి, మరెలా? రోజంతా కష్టపడి సంపాదించేది ఏమిటో, ఏదో, వచ్చిన డబ్బంతా తప్పి గుంజుకుంటాడు తన తండ్రి.

సాంబు, వాడి అన్న కిష్టిగాడు, వాళ్ళమ్మ, వాళ్ళ నాన్న అందరూ సంపాదిస్తారు. అయితే మాత్రం వచ్చిన డబ్బంతా ఆ కల్లు, సారాయిలకే అంకితం చేస్తాడు, తన తండ్రి. తను, అన్నయ్య కష్టపడి సంపాదించిన

---

చే నవ్వు?

అసలు జరిగిందేమిటంటే- తాంబూలమంటే పడదుగాని సుశీలకి మిఠాయి కిళ్ళీ వేసుకుంటే పర్వాలేదు. రెంటికి పెద్ద తేడా లేక పోయినా కిళ్ళీలో అదనంగా వేసే సుగంధ ద్రవ్యాలే అందుకు కారణమై యుంటాయి-

బామ్మగారి బలవంతం వల్ల ఎలాగూ తినక తప్పదు కదాని సుశీల మాత్రం కమ్మని కిళ్ళీ ఒకటి కటించి ఎవరూ చూడకుండా జేబులో పెట్టుకు తీసుకొచ్చి ఎవరూ చూడకుండానే తాంబూలాల పళ్ళెంలో పెట్టేను-

ఈ మధ్యలో ఏమైందో యేమిటో కట్టించి తెచ్చిన కిళ్ళీ మాత్రం సుందరవిగాడి కొడుకు పరమైంది- కిళ్ళీ అనుకుని వేసుకున్న తాంబూలం సుశీలకు కిక్కిచ్చి పడిపోయేలా చేసింది.

ఈ సంగతి తెలిసిన బామ్మగారు ఒకటే నవ్వు-బోడి నవ్వు- పైగా సుందరంగాడి కొడుకు నెత్తుకొని ముద్దులు: వెధవది ఒక్కు మందింది.— చెప్పకేం సుశీల చిన్నబుచ్చుకుంది-

అప్పట్నుంచి ఎవరింటికి భోజనాల కెళ్ళినా మేం కట్టించుకుని జేబులో వుంచుకుని భోజనాలైన వెంటనే మా డొక్కంటికి తెలియకుండా వేసుకోవటం మొదలెట్టాం

డబ్బును గుంజుకొవడమే గాకుండా, తాగి వచ్చి ఇష్టమొచ్చినట్లు దావ బాదు తాడు.

మరీ, మరీ ఆలోచిస్తున్న కొద్దీ ఆ వచ్చపాంటు మరీ మరీ ఊరిస్తుంది. మనసులో మహా గట్టిగా తీర్మానించు కున్నాడు, ఎట్లయినా సరే ఆ వచ్చ ప్యాంటు కొనాలని.

★ ★ ★

ఇంతకు సాంబు ఏం పని చేస్తా డంటే చెప్పులు కుడతాడు. పాలిష్ చేస్తాడు. బాగానే వుంటుంది వాని వ్యాపారం. సెంటర్‌లో ఉంది వాడి చిన్న స్థావరం. వాని స్థావరానికి ఎదురుగా వుంది. ఓ రెడీమేడ్ (బట్టలషాపు) ఆ రోజు పని ముగించుకుని సాయం త్రం ఇంటికి వెళుతుంటే యధాలాపంగా చూశాడా షాప్ వంక. వాడి కళ్ళు టక్కున ఆగిపోయాయి. ఆ రెడీమేడ్ షాప్‌లో వ్రేలాడగట్టబడి వుండింది. చాలా అందంగా వుంది ఆ ప్యాంటు. అప్పటి నుండి ఎందుకో వాని కాప్యాంటు అంటే చాలా ఇష్టం ఏర్పడింది. చిరుగులతో వున్న తన నిక్కరును చూసుకున్నాడో మారు. ఆరోజు వచ్చిన లెక్క చూసుకున్నాడోమారు. ఎనిమిది న్నర వచ్చింది.

ఏదో ఆలోచిస్తూ నడుస్తున్నాడు సాంబు. ఇంతలో టక్కున ఓ ఆలోచన మదిలో మెదిలింది. ఇంట్లో ఈ లెక్క ఎనిమిదిన్నర అని చెప్పకుండా మూడున్నర అంటే??? వానిలో ఎన్నో ఆలోచనలు మెదిలాయి. అమ్మో! అయ్యో!! అయ్య కొట్టడూ? అన్న ఆలోచనలతో తల్లడిల్లాడు. మనసు దాని వైపే మొగ్గ వేస్తోంది.

ధైర్యం కూడదీసుకొని మెల్లగా ఆ షాపు దగ్గరికి పోయి

ఏమండీ "ఆ ప్యాంట్ ధర ఎంత" అన్నాడు.

"ఏదీ, ఆ వచ్చపాంటా" అన్నాడు ఓనర్.

"ముప్పైఅయిదు" తిరిగి అన్నాడు.

"వద్దులే"ండంటూ వచ్చేశాడు.

"అమ్మో" ముప్పై అయిదా? తన దగ్గర అంత డబ్బేది?

ఇ దాక వచ్చిన ఆలోచనను అమలు పర్చడానికే నిశ్చయించు కున్నాడు మరే ఆలోచన రానందున.

ఈ విధంగా రోజూ వచ్చిన డబ్బులో ఎంతో కొంత దాచి పెట్టాలని ఆలోచిస్తూ తల్లి తండ్రులకు తెలియకుండా ఐదు రూపాయలు దాచిపెట్టి మిగిలిందంతా తల్లి కిచ్చాడు.

తల్లి ఆశ్చర్యపోయి "ఏంరా సాంబూ ఈ రోజు ఇంత తక్కువ ఇచ్చినావు," అంది.

"అంతేనమ్మా వచ్చిందని" చెప్పాడు వెళ్ళబోతూ.

"కామోసు" లెమ్మని ఊరుకుండా తల్లి.

★ ★ ★

నాల్గు రోజుల తర్వాత లెక్కచూసుకున్నాడు రహస్యంగా సరిగ్గా ఇరవై మూడు రూపాయలుంది, అంటే ఇంకా పన్నెండు రూపాయలు కూడబెట్టాలను

కున్నాడు.

వాడికి భయంగా వుంది. తన ఆ డబ్బు కూడబెట్టేసుకునే లోగా ఆ ప్యాంటుని ఇంకెవరయినా కొంటారని ఆ ఆలోచన రాగానే ఒళువెల్లా వణ్కి పోయాడు. పాపం ఎంతో బాధపడ్డాడు ఎవరో తన వస్తువును లాక్కుని వెళ్ళిపోతున్నారన్న భావన కలిగింది.

మెల్లగా ఆ షాప్ ఓనర్ దగ్గరకి పోయాడు. ఆ షాప్ ఓనర్‌కి గూడా సాంబు అంటే చాలా ఇష్టం. సాంబు రోజూ ఆ ప్యాంటు కేసి చూస్తూ (ఆశగా) వెళ్ళిపోవడం గమనిస్తూ వుంటాడు.

"ఏంటోయ్" అన్నాడు.

"ఏమండీ ఆ పచ్చప్యాంటు కావాలండి".

వినయంగా సాంబుని గమనించి అన్నాడు మెల్లగా,

"మరి నీదగ్గర డబ్బుందా"

"ఏమండీ! ఒక్క వారంరోజుల్లో కల్లా నేనే ఆ పచ్చప్యాంటుని తప్పకుండా కొంటానండి! ఇప్పుడే కొంత డబ్బు జమచేశాను. ఇంకెవరికీ "అమ్మరు కదా" అన్నాడు.

ఆ ఓనరు వింతగా చూసి "తప్పకుండా కొంటావా" అన్నాడు. వాడిముఖం మతాబులా వెలిగిపోయి "అవునండీ! తప్పకుండా కొంటాను" అన్నాడు,

"సరే! ఎవరికీ అమ్మను సరేనా" అన్నాడు,

వాడి చిన్నగుండె ఆనందంతో కొట్టుకుంటుంది. హుషారుగా ఇంటికిబయలుదేరాడు,

○ ○ ○

డబ్బు జాగ్రత్తగా లెక్కపెట్టుకున్నాడు. సరిగ్గా ముప్పైఐదు రూపాయలు అబ్బ సరిగ్గా సరిపోయాయి, ఈరోజు ఎట్లయినా ఆ పచ్చప్యాంటుని కొనుక్కోవాలి. తను ఈ ముప్పైఐదు రూపాయల దాచినట్టు ఇంటిలో ఎవరికీ తెలియగూడదని ఊహించుకుంటూ, రేపు కొని వేసుకోబోయే ఆ ప్యాంటునిగూర్చి ఆలోచిస్తూ పడుకున్నాడు.

○ ○ ○

మరువాడు ఉదయం లేచాడు హుషారుగా. వాడికి ఎంతో ఆనందంగా ఉంది. ఈరోజు తను ఎట్లయినా కొనాలి ఆ ప్యాంటుని. అనుకొని జాగ్రత్తగా డబ్బు తీసుకొని బయలుదేరాడు.

సాంబు పరిగెత్తుకుంటూ వస్తున్నాడు. ఆ రెడిమేడ్ షాపుకేసి. పచ్చప్యాంటు వాడి కళ్ళకు గాలమేసి లాగినట్టు లాగుతుంది.

ఇంక ముప్పై అడుగులే ఉంది. పరిగెత్తుకొని వస్తున్నాడు. విలుకాడు విడిచిన బాణంలా రయ్యిన దూసుకొస్తున్నాడు ఆశగా. ఆ చుట్టుప్రక్కల ప్రజలంతా వాని ఉరకలు పరుగులు చూచి ఆశ్చర్యపోయి నోరెళ్ళబెట్టారు. అవేమీ పట్టించుకోకుండా తన లక్ష్యం ఆ పచ్చ ప్యాంటేనని పరిగెత్తిపరిగెత్తి వస్తున్నాడు

ఇంక పది అడుగులే! రోడ్డును క్రాస్ చేసి పరిగెత్తుకొస్తున్నాడు. ఇంతలో-

## “నేనే”

ఓ హెల్మెట్‌వాలా రాష్‌గా దూసుకుపోతున్నాడు ఆపాడు ట్రాఫిక్ పోలీసు

“ఎవరయ్యా నువ్ ఇంత జబర్దస్తీగా పోతుండవ్ తియ్ చలానా? దమాయించాడు

“ఓరినీయవ్వ నేనేరా వెంకటపతి సి యస్.ఐ.ని” హెల్మెట్ తీసాడు ఎస్.ఐ.

## భయం

“నా కథ ఎందుకు వేసుకోవట్లేదండీ?”

వర్ధమాన రచయిత రామానంద్ ఎడిటర్‌ని అడిగాడు

“అమ్మో? ఇంకేమన్నా ఉందా? ఒక్క కథ ప్రచురించామన్న అలుసుతో నువ్వు మరిన్ని కథలు పంపిస్తావ్”

భయంగా చెప్పాడు. ఎడిటర్

-సాయిని రామకృష్ణంరాజు

దూసుకొచ్చింది ఓ లారీ! దూస్సున దూసుకుపోయింది వాడిమీదుగా- అయిపోయింది సాంబు బతుకు.

ఎదురుగా వస్తున్న వాహనాలను గుర్తించకుండా, గమనించకుండా ఆ రోడ్డుని క్రాస్‌చేసి ఆ పచ్చప్యాంటుకేసి చూస్తూ తన లక్ష్యం నెరవేరిందనే ఆనందంలో పరిగెత్తుకొస్తున్నాడు. ఇంతలో ఇంత ఘోరం జరిగిపోయింది.

నిమిషంలో ఆ ప్రదేశమంతా హాహాకారాలతో నిండిపోయింది. అందరూ సానుభూతిగా మాట్లాడుకున్నారు వాడివేమీ పట్టలేదు. వాడికళ్ళు దేనికోసమో వెతుకుతున్నాయి. అక్కడికివచ్చిన షాప్ ఓనరు అది గమనించి పచ్చప్యాంటు తెచ్చాడు. అంతవరకూ నల్లగా అయిపోయిన మొఖం కాంతివంతంగా మెరిసి అప్రయత్నంగా దాన్ని తన చేతులారా తడిమి ప....చ్చ....ప్యాం....టు.... అని పాపం ప్రాణాలు వదిలాడు! వాడి చేతిలో వున్న పచ్చప్యాంటుమాత్రం ఇదేమీ పట్టనట్టు ఊగసాగింది. ★